క్లుప్తంగా

సామూహిక కుంకుమార్చన పూజలు



చిట్యాల: మండలంలోని నైన్‌పాక గ్రామంలో శ్రీ రామకృష్ణ పరమహంస భజన మందిర వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం సకల జగత్ గ్రామ క్షేమార్థం శాంతి హోమం సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించినట్లు రామదాసు తెలిపారు. ఈ కార్యక్రమానంతరం అన్నదానం చేపట్టారు. ఈ పూజా కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీఐలయ్య, కంచర్ల రమేష్, మారెళ్ల రఘుపతిరెడ్డి, దేవేందర్ రెడ్డి, నూక వీరయ్య, నక్క రవి, ఐలాపురం రవి, రామగిరి సాంబయ్య, వివిధ గ్రామాల పీఠాధిపతులు హాజరయ్యారు.

వార్షికోత్సవ పూజలు



మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని శివాలయం నిర్మించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం ఆలయంలో వార్షికోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోటె ధర్మారావు, పూజరి భైరవభట్ల వెంకటేశ్వర్లశర్మ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

ఎస్ఎస్ తాడ్వాయి: కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా యాషాడపు మల్లయ్యను నియమించినట్లు మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ తెలిపారు. సింగల్ విండో డైరెక్టర్‌గా, పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కృషి చేస్తున్న కాల్వపల్లి గ్రామానికి మల్లయ్యను ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ నిర్ణయం మేరకు బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రిని కలిసిన నాయకులు

ములుగు రూరల్: జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌ను బీఆర్‌ఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కోయిల మహేష్, నాగ రమేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని అబ్బాపురంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్ సమక్షంలో మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ ప్రతిష్టతకు యువత కీలకమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన విభాగం నాయకులు ఉన్నారు.

రేపటి నుంచి కౌన్సెలింగ్

ఏటూరునాగారం: తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల ఏటూరునాగారంలో డిగ్రీ చదివే గిరిజన విద్యార్థులకు జూన్ 1 నుంచి 12వ తేదీ వరకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ శివకల్యాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష రాసి అర్హత సాధించిన విద్యార్థినులు ఏటూరునాగారం మహిళా డిగ్రీ కళాశాలలో రిపోర్ట్ చేయాలన్నారు. రిపోర్ట్ చేసేందుకు వచ్చే విద్యార్థినులు వారి వెంట పదో తరగతి మార్కుల మెమో, ఇంటర్ మెమో, టీజీయూజీసీఈటీ హాల్‌టికెట్, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, 5, 10 వతరగతి వరకు స్టడీ, కండక్ట్, బొనిఫైడ్ ధ్రువీకరణ పత్రాలు, పాస్ ఫోటోలు ఐదు వెంట తీసుకురావాలన్నారు. మరింత సమాచారం కోసం 8978905817 నంబర్‌ను సంప్రదించాలి.

నిధులు మంజూరు చేయాలి

ములుగు రూరల్: జిల్లాలోని కొత్తగూడెం మండలం బత్తులపల్లి, పోగుల్లపల్లి, పునుగుండ్ల, ములుగు మండలం జగ్గన్నపేట, వెంకటాపూర్ (ఎం) మండలం బుర్గుపేట, గోవిందరావుపేటమండలం దుంపెల్లిగూడెం, తాడ్వాయి మండలం రంగాపురం, ఏటూరునాగారం మండలం శకర్‌రాజ్‌పల్లి, రామన్నగూడెం, కొండాయి, మంగపేట మండలం సంగంపల్లి, బుచ్చంపేట గ్రామాలలో నూతన సబ్ స్టేషన్ల నిర్మాణానికి నిధులు మంజూరి చేయాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. జిల్లాలోని గిరిజన, గిరిజనేతరులు అత్యధికంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. వ్యవసాయానికి అవసరమైయ్యే సాగు నీరుకోసం ఎక్కువ మొత్తంలో బోర్లపై ఆధారపడి సాగు చేస్తున్నారని విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్‌ల నిర్మాణం చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు.

ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మహదేవపూర్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ రఘువరన్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండలంలో జూన్ 2 నుండి 22వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సమర్థవంతంగా నిర్వహించుటకు గాను తీసుకోవలసిన చర్యలపై దిశనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రాణిబాయి, ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఉపాధిహామీ ఏపీఓ రమేష్, ఐకేపీ ఏపీఎం రవీందర్, వ్యవసాయ శాఖ అధికారి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



మహదేవపూర్: మాట్లాడుతున్న రఘువరన్



పలిమెల: రైతు వేదికను పరిశీలిస్తున్న అధికారులు

పలిమెల: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ సుధీర్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికను సందర్శించి రైతు సంబరాల గురించి ముందస్తు ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో మండల స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుంచి 22వ వరకు ఆయా గ్రామాలలో ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు జరిగే ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని వర్గాలు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉత్సవాల్లో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి, ఏపీఓ సునీత, తహసీల్దార్ స్రవంతి, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి

టేకుమట్ల: గ్రామాల్లో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై చల్ల రాజు అన్నారు. మంగళవారం మండలంలోని వెలిశాలలో మేము సైతంలో భాగంగా సర్పంచ్ చింతపెల్లి స్వామిరావు ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక సీసీ కెమెరా100 మంది పోలీసులతో సమానమన్నారు. మండలంలోని గ్రామాల్లోని కూడలీలలో, రద్దీ ప్రాంతంలో, గ్రామ ప్రారంభం, చివరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలోని వచ్చి అసాంఘిక కార్యక్రమాలు, చోరీలకు పాలపడితే సులభంగా గుర్తించవచ్చని అన్నారు. అలాగే వ్యాపారులు కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి దొంగతనాలకు తావులేకుండా ఉండవచ్చని అన్నారు. గ్రామంలో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో అందరి సహకారంతో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, నేర రహిత మండలంగా మార్చుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ స్వామిరావు, మాజీ సర్పంచ్ ఎండీ కమురోద్దీన్, పోలీస్ కానిస్టేబుళ్లు మధూకర్, రాజు, వ్యాపారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్సై చల్ల రాజు

రైతులు అధైర్య పడొద్దు

భూపాలపల్లి రూరల్: మండలంలోని రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తుందని ఎంపీపీ మండల లావణ్య సాగర్ రెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లావణ్య అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ.. ధాన్య కొనుగోలు కేంద్రాల్లో రైతుల చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని తెలిపారు. గండ్ర వెంకటరమణారెడ్డి సంపూర్ణ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలకు తారు రోడ్డు తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లెలతో పాటు పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో శానిటేషన్ పనులు ప్రారంభించాలని పైపులైన్ లీకేజీలు సరిచేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. జూన్ రెండు నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు సర్పంచులు, జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, ఎంపీడీఓ అనిల్ కుమార్,ఎంపీఓ నాగరాజు, వైస్ ఎంపీపీ సముద్రాల దీపారాణి శ్రీనివాస్, తదితర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ లావణ్య

తడిసిన మక్కలను కొనుగోలు చేయాలి

చిట్యాల: అకాల వర్షంతో తడిసిన మక్కలను, ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకేపీ కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. తెల్లవారు జామున కురిసిన అకాల వర్షంతో కొనుగోలు కేంద్రానికి తెచ్చిన మక్కలు, ధాన్యం తడిసిపోయాయని అన్నారు. దీంతో అనేక రైతులు ఇబ్బందులకు గురై నష్టపోయారని తెలిపారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు గుట్ల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, సర్పంచ్‌లు ముకిరాల మధువంశీకృష్ణ, గజ్జి రవి, నాయకులు మూల శంకర్ గౌడ్, చిలుకల రాయకోంరు, కుమార్, బుర్ర శ్రీనివాస్, మార్కండయా, శ్రీనివాస్, సారయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



మక్కలను పరిశీలిస్తున్న సత్యనారాయణరావు

విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో..

టేకుమట్ల(గోరికొత్తపల్లి): మండలంలోని గోరికొత్తపల్లిలో కొనసాగుతున్న పోచమ్మతల్లి, పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠామహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు వైనాల ప్రభాకర్, సూదబోయిన ఓంప్రకాష్, జోరు సుదర్శన్, ప్రేమ్‌జీ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న సత్యనారాయణరావు

ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



ప్రతిష్ఠాపన పూజల్లో గ్రామస్తులు

కాటారం: మండల కేంద్రంలోని గారెపల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయ, ధ్వజ స్తంభం స్థిర ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు ప్రతిష్ఠాపన వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ పునఃనిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి రోజులో భాగంగా మంగళవాయిద్య వేద స్వస్తి వాచనములతో విఘ్నేశ్వర పూజ పుణ్యాహ వాచము, రుత్విక్ వరణి రక్షాబంధనము, పంచగవ్య ప్రాశన యజ్ఞశాల ప్రవేశం, అఖండ జ్యోతి ప్రజ్వలన, నవగ్రహవాస్తు యోగిని క్షేత్రపాలక లింగతోభద్ర మంటప స్థాపన పూజలు నిర్వహించారు. అలాగే అగ్ని ప్రతిష్ఠాపన స్థాపిత దేవతమూలమంత్ర హవనములు, నవగ్రహవాస్తు మండప హవనములు జలాధివాసము, హారతి మంత్రపుష్పములు, చతుర్వేద సేవలు, తీర్థప్రసాద వితరణ, మహాఅన్నప్రసాద వితరణ, పౌరానిక కార్యక్రమాలు చేపట్టారు. మండలంతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పురోహితులు మాడుగుల నాగరాజు శర్మ ఆధ్వర్యంలో వేద బ్రహ్మణులు పూజాకార్యక్రమాలు కొనసాగించారు.

సభను బహిష్కరించిన సర్పంచ్‌లు!

టేకుమట్ల: అప్పుల్లో సర్పంచ్‌లు ఉంటే దశాబ్ది ఉత్సవాలు ఎలా జరుపాలని అంటూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ నిర్వహించిన అవగాహన సదస్సులో సభను సర్పంచ్‌లు బహిష్కరించినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వం ఏర్పాటై 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలో అడుగుపెటనున్న తరుణంలో జూన్ 2 నుంచి 22 వరకు ప్రతీ గ్రామంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌లు సభ నుంచి బయటికి వచ్చి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిసింది. సభలో ఉన్న సర్పంచ్‌లు ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం.

మహిళలకు వైద్య పరీక్షలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు పలు రకాల వైద్య పరీక్షలు వైద్యాధికారి డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. రక్తనమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. పలువురికి మందులు పంపిణీ చేశారు.

గీత కార్మికుడికి గాయాలు

భూపాలపల్లి రూరల్: తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన భూపాలపల్లి మండలంలోని పెద్దపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రం రవి రోజు వారిలాగే తాటి చెట్టు ఎక్కుతుండగా మోకు జారీ కిందపడి గాయలయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానికులు భూపాలపల్లి పట్టణంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. గాయాలైన కార్మికుడిని ఆస్పత్రిలో గీత కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, ఏరికొండ సంపత్ కుమార్ పెరుమాండ్ల తిరుపతి, గుర్రం సంపత్ గౌడ్, కాసగోని సురేష్ పరామర్శించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్లు

కాటారం: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంపీఓ ఉపేంద్రయ్యకు వినతిపత్రం సమర్పించారు. అంతకుముందు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌కేవీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యాల శశికుమార్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కారోబార్స్, బిల్ కలెక్టర్లు, స్వీపర్లు, ఎలక్ట్రీషియన్స్, వాటర్‌మెన్, డ్రైవర్స్ సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా పోరాటం చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయడంతో పాటు పీఆర్‌సీలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్ వేతనంగా ఇవ్వాలన్నారు. జీఓ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, కారోబర్లకు రూ.19,500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,500 వేతనంగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక గ్రాంట్ ద్వారా వేతనాలు ఇవ్వాలని, రెగ్యులర్ వేతనాలు అందించాలని, కారోబార్, బిల్‌కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, వారికి పంచాయతీ అసిస్టెంట్‌గా నామకరణం చేయాలని పేర్కొన్నారు. కొండయ్య, రవి, మల్లయ్య, లక్ష్మీనారాయణ, దేవేందర్, రవి, మహేశ్ ఉన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కన్నాయిగూడెం: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కన్నాయిగూడెం మండల పీహెచ్‌సీ వైద్యుడు అభినవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుట్టలగంగారంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఫీవర్ సర్వే చేసి వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అభినవ్ మాట్లాడుతూ.. వర్షాకాలం సమీపిస్తున్నందున ఏజెన్సీ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. వేసవి కాలం కావడంతో ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరి, ఫార్మసిస్ట్ గంగాధర్, ల్యాబ్ టెక్నీషన్ సురేష్ తదతరులు పాల్గొన్నారు.

వాజేడు: మండల పరిధిలోని కొంగాల గ్రామంలో జ్వరాల తీవ్రతపై డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి జ్వరాలు ఉన్నాయా లేవా అడిగి తెలుసుకున్నారు. జ్వరంతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలను సేకరించి ఆర్డీటీ పరీక్షలు చేశారు. గ్రామంలో ఉన్న మురుగు గుంటలు, కాలువల్లో టీమోపాస్ మందును చల్లారు. వైద్య పర్య వేక్షకుడు కోటిరెడ్డి, ఏఎన్ఎమ్ చాయాదేవి, ఆశ కార్యకర్తలు ఉన్నారు.



వాజేడు: గ్రామస్తులతో మట్లాడుతున్న వైద్యులు

అధికారమే లక్ష్యం

ఎస్ఎస్ తాడ్వాయి: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు ముందుకు సాగాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి నాయకులు, కార్యకర్తలే బలమని పార్టీ బలోపేతం కోసం కలిసి కట్టు పనిచేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. కేసీఆర్ మోసపూరిత వాగ్దానాలను, నెరవేర్చని హామీలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మార్క విజయ్ ఉన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

కాళేశ్వరం: ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో హనుమకొండలో జూన్ 4న నిర్వహించనున్న మహాసభ కరపత్రాన్ని మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి పార్లమెంట్‌లో బిల్లును ఆమోదింపజేసే విధంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగా హాజరుకానున్నారని సభను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఆయన వెంట మంథని రవితేజ, గణపతి, రాజు, రాజశేఖర్, అవినాష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

వంతెనపై నిలిచిన వర్షపు నీరు



వంతెనపై నిలిచిన నీరు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కుదురుపల్లి వాగుపైన గల వంతేనపై మంగళవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి నీరు నిలిచింది. చిన్న వానకే వంతెనపై గుంతల్లో నీరు భారీగా నిలువడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. అధికారులు మరమ్మత్తులు చేయాలని పలువురు వాహనదారులు చోదకులు కోరుతున్నారు.

శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను మంగళవారం జిల్లా వ్యాప్తంగా పలు మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీధర్‌బాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో చాకచక్యంగా వ్యవహరించి రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



భూపాపల్లి రూరల్: కేక్ కట్ చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు



కాటారంలో..

గురుకులాల్లో అర్హత సాధించిన విద్యార్థులు

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని రంగయ్యపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన హరిక, శ్రీశాన్వీ, కీర్తన, సహస్రిత, వైష్ణవి, రిత్విక్‌లు 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వణీంద్రమణి మంగళవారం తెలిపారు. ప్రతీ సంవత్సరం పాఠశాల నుంచి గురుకులాలలో విద్యార్థులు అర్హత సాధిస్తున్నారని అన్నారు.

వాణీ విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

రేగొండ మండల కేంద్రంలోని వానీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 5వ తరగతి గురుకుల అర్హత పరీక్షకు 25 మంది విద్యార్థులు హాజరు కాగా 18 మంది అర్హత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గాజర్ల తిరుపతి తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు గురుకులాల్లో ప్రవేశ పరీక్షలో అర్హత సాధించడం అభినందనీయమన్నారు.

చిట్యాల: మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో చదువుతున్న 8 మంది విద్యార్థులు తెలంగాణ గురుకుల సెట్ 2023 ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచారు. ఐదవ తరగతిలో ప్రవేశాలకు అర్హత సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎండి రాజ్ మహమ్మద్ మంగళవారం తెలిపారు. ప్రతీ సంవత్సరం పాఠశాల నుంచి గురుకుల సెట్‌కు నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు, ఐదవ తరగతిలో ప్రవేశాలు పొందునందుకు చాలా గర్వకారణంగా ఉందన్నారు.



చిట్యాల: అభినందిస్తున్న ఉపాధ్యాయులు

అధికారుల నిర్లక్ష్యంతో ఆలస్యం

ఏటూరునాగారం: అధికారుల నిర్లక్ష్యంతో ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో ఆలస్యం అవుతుందని సీపీఎం మండల కార్యదర్శి దావూద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. 50 శాతం ధాన్యం కూడా తరలించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కురిసిన అకాల వర్షంతో రైతులు దిగాలు చెందుతున్నారని, ఆరుకాలం పండించి చేతికి వచ్చిన పంట చేయి జారిపోతుందేమోనని ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రత్యేక దృష్టి రైతులపై సారించి లారీల కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వసంత మహేష్, చిక్కుల విజయ్, జనగాం లక్ష్మయ్య, కుమ్మరి సమ్మయ్య, గోగు బాబు, కుమ్మరి రమేష్ ఉన్నారు.



నిలిచిన నీటిని చూపిస్తున్న దావూద్